# వన్ బై టూ

"వన్ బై టూ టీ." బీడీపొగ గుప్పుమని వదిలి ఆర్డరిచ్చాడు నర్సింహులు.

కొయ్యటేబులుకి అవతలి పక్కన కూర్చుని తాటాకు కప్పు చిల్లులోంచి ఆకాశాన్ని చూస్తున్నాడు జోగులు.

"ఏంట్రా అది? అట్టా చూకుంటావు?" నర్సింహులు ప్రశ్నించాడు.

చిందరవందరగా పడిన జుట్టు పైకెగ తోసుకుని నర్సింహులికేసి తిరిగాడు జోగులు.

"ఏం లేదెన్! ఒట్టినే!"

"సరిలె, టీ తాగు. సల్లారిపోగల్దు."

గ్లాసులో మరకలమధ్య ఖాళీలోంచి టీ ఎంతవరకుందో చూశాడు జోగులు. సగానికి ఇంకా ఎక్కువగా ఉంది.

"ఈ 'వన్ బై టూ' ఎవరు కని పెట్టార్రో గాని మనకి శానా వాటంగుంది" అన్నాడు జోగులు నవ్వుతూ.

పకాలున నవ్వాడు నర్సింహులు.

"ఎవడో ఏటి? మనలాటోడే కని పెట్టుంటాడు. మనలాటి బీదోళ్లే ఇలాం టివి కనిపెట్టగల్రు. సూడు. అమెరికా వోడూ రాకెట్టు కనిపెట్టాడు. రష్యా వోడూ కనిపెట్టాడు. కాని ఇద్దరూ ఖర్చు వన్ బై టూ వేసుకుని రాకెట్టు వేసుంటే ఇద్దరికీ బోల్డు లాభం ఉండేది. కాని ఈ వన్ బై టూ సంగతి ఆళ్లకి తెల్దు. డబ్బున్నోడికి బుర్రుండదు."



ఏం బోధపడనట్టుగా ముఖం పెట్టాడు జోగులు.

"నీ కిలాంటి ఇషయాలు ఎరుకనేదు. పెపంచజావం బొత్తిగా లేదసె నీకు!"

గ్లాసు ఖాళీచేసి టేబులుమీద పెట్టి లేచాడు.

"లెగు, లెగు. బండొచ్చే ఏళయినాది, టేషనుకి బోదాం." బీడీ ముట్టించి లేచాడు జోగులు.

టీకి డబ్బు లివ్వడం ఆ వేళ జోగులు వంతు. మొలలోంచి పదిహేను పైసలు తీసి ఇచ్చి బయటకు నడిచాడు.

రిక్షాలు మువ్వల చప్పుడుతో ముందుకి సాగాయి.

● ● ●

"ఇంకా కూడు దిన్నం అవ్వలే! బేగే తెములు. సినిమాకి టైమైపోనాది." నర్సింహులు గుడిసెముందు మంచుని కేక పెట్టాడు జోగులు.

"లోనకి రావెసె! మంచంమీద కూకుండు. నిముసంలో దెమల్నా?" గబగబా జొన్నకూడు ముద్దలు నోట్లో కుక్కుకుని మంచినీళ్ళు తాగాడు నర్సింహులు.

"నెమ్మదిగా దిను, మావా! పొలవార తాది" సీతాలు ఆత్రతతో అంది.

"పరవానేదె! ఈమాత్రానికే!" నవ్వాడు నర్సింహులు. మూతి తుడుచుకుని బీడీ ముట్టించి బైటకు నడిచాడు.

● ● ●

వెన్నెలరాత్రి. కబుర్లు చెప్పుకుంటూ తిరిగి వస్తున్నారు.

"ఆ సిన్మాడి తస్సాదియ్యా! యన్టోడి దేం బలంరా, నర్సింహులూ! పదేనుమంది కత్తులు బుచ్చుగొచ్చినా వాళ్ళందర్నీ సావ గొట్టి తరిమేశాడు. ఆడిది కండా? ఇనుమా?" ఆశ్చర్యంతో ప్రశ్నించాడు జోగులు.

"మరే టనుకున్నావు యన్టోడంటే? ఆడి కున్న గుండెబలం, ధైర్యం ఎవ్వడికే వేదు. ఎయ్యిమందినా గావలాబెట్టినా పరే మాసటేళకి కోటలోకొచ్చి రాజ కుమారితో సికారు సేత్తానంటాడు. సేసి తీరుతాడు. బగమంతుడు దిగొచ్చినా ఆడి కెదురు వేదు. అసలాడు దైవాంశతో బుట్టుండాడెసె!" నిశ్చయంగా ధ్వనించింది నర్సింహులి కంఠం.

"అంతే అయింటాదిరా! నేకపోతె ఏటా బలం? ఏటా ధైర్యం?" వంత పలికాడు జోగులు.

"బేగె నడెసె! మళా బొద్దున్నే లెగాలి."

చకచక నడవసాగా రిద్దరూ,

---

ఏం కావాలి అని అడిగితే "వన్ బై టూ టీ!" అన్నా డతడు. తలకి కట్టు కట్టుకొని ఒక్కడే కూర్చున్న అతడిని చూసి నవ్వాడు సర్వరు. "వన్ బై టూ యా!" అని విస్తుపోయాడు. "ఏం వద్దు" అని బయటికి నడిచా డతడు.

---

"ఇంకెంతో దూరం నేదు." లైటు స్తంభంకేసి దృష్టి సారించాడు నర్సింహులు.

జోగులు దృష్టి చిన్న కంకరరాతి పక్కనే పడున్న వస్తువుకేసి మళ్లింది.

వంగుని తీశాడు.

రూపాయికాసు.

"ఏట్రా అది?" వెనక్కి తిరిగాడు జోగులు.

"రూపాయికాసురా! బగమంతుడి పెసాదం." జేబులో భద్రంగా పడేశాడు జోగులు.

"రూపాయికాసా? దొరికిందా?" నర్సింహులు ఆత్రతతో చూశాడు.

"అవునెసె! పోదాం, పద." నడక సాగించాడు జోగులు.

"ఒరే, జోగులూ! అర్ధరూపాయి ఇటివ్వరా!" అన్నాడు నర్సింహులు.

"ఎందు కివ్వాల్రా?" ఆశ్చర్యంతో ప్రశ్నించాడు జోగులు.

"వన్ బై టూరా! ఇంతవరకు మన మేటి సేసినా వన్ బై టూయే సేసినాం. మనం తాగే టీ, సుక్క—పతీదీ వన్ బై టూయే."

"నా నివ్వను." జోగులు మొండిగా పలికాడు.

"ఇది నాది. నాకు దొరికినాది. నీ కెందు కివ్వాల్న? ఇయ్యేళ నాకు మూడ్రూపాయలొస్తె నీకు ఐదొచ్చినై. నా కందులో వన్ బై టూ ఇచ్చినావేటి?"

చిత్రంగా నవ్వాడు నర్సింహులు.

"ఒరే, జోగులూ!అది కట్టార్జితంరా. అది ఎవడిది వాడిదె. కాని ఇది అనుకోకుండా వచ్చినాది. ఇట్టాంటాటిలో మనం వన్ బై టూ సేసుకోవాల.కట్టపడి తెచ్చుకుందాటోనూ, పెళ్లాం ఇషయం లోనూ వన్ బై టూ అడగన్లే."

నర్సింహులు నవ్వుమాటలు వికృతంగా కనపడ్డాయి జోగులుకి.

"సరె, దీసుకో." అయిష్టంగానే అర్ధరూపాయి తీసి ఇచ్చాడు.

✱ ✱ ✱

"జోగులన్నా! నువ్వుకూడా పెళ్లి సేసేసుకోరాదూ?" సీతాలు ప్రశ్నించింది.

"అప్పుడే ఎందుకు, పెళ్లమ్మా! కొన్నాళ్ళిలా బతకనీ."

"అప్పుడే ఎందుకేటి! పాతికే ళ్లొచ్చినయి." సీతాలు మూటను భుజం మార్చుకుంది.

"బేగెరండెసె! పొద్దెక్కి పోతున్నాది." నర్సింహులు కేక పెట్టాడు.

"నీ దంతా తొందర, మావా! కాళ్ళు పీకుతున్నాయి." ఉస్సురుమంటూ రోడ్డు పక్క రాయిమీద కూలబడింది సీతాలు.

"అప్పుడే కాళ్ళు నొస్తున్నాయంటే? ఎత్తుకోమంటావేటి?" పరిహసించాడు నర్సింహులు.

"సేతనయితే సెయ్." చిలిపిగా చూసింది సీతాలు.

'ఆమాత్రం సేయలేనంటే!" రెండు చేతులతోటి ఎత్తి పట్టుకున్నాడు.

"ఛీ! వదులు, మావా! నలుగురూ నడిసే దారి. సూస్తారనయినా లేదు. జోగులు ఏటనుకొంటా డేటి?" విడిపించుకుని నేలకు దూకి మూట ఎత్తుకుంది.

"ఏ టనుకొంటాడు? 'ఇక నాబం నేదురా! తిరనాళ్ళనుంచి రాగానే మనవూ మనువాడేయాల' అనుకొంటాడు." ఫక్కున నవ్వాడు నర్సింహులు.

జోగులు తల వంచుకుని నవ్వాడు.

గబగబా అడుగు లేయడం మొదలు పెట్టారు.

తిరనాళ్ళలోకి వెళ్లగానే ముగ్గురిలోనూ ఉత్సాహం పెల్లుబికింది. అంతా కలియదిరిగారు. మూడణాలు ఇచ్చి రంగులరాట్నం ఎక్కారు.

సీతాలు నాలుగణాలు పెట్టి మట్టి పైపు కొని నర్సింహులి కిచ్చింది.

"పేమకానుకేంటే?" చిలిపిగా నవ్వాడు నర్సింహులు.

సీతాలు బుగ్గ ఎరుపెక్కింది.

మధ్యాహ్నం మూట కట్టి దెచ్చుకుని తిండి దిని, మరికొంతసేపు తిరిగి ఇంటి ముఖం పట్టారు.

పోలేరమ్మ చెరువుగట్టుంట కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు.

ఇంతలో కెవ్వుమని కేక వినిపించింది. తల దిప్పి చూశా రందరూ.

చెరువు మెట్ల దగ్గిర విలబడి ఎవరో కేకలు పెడుతున్నారు.

నర్సింహులు పరుగెత్తాడు అటుకేసి.

"రక్షించండి, బాబో! నా కొడుకు." ఒక ఇల్లాలు గుండెలు బాదుకొంటూ శోకాలు పెడుతూంది.

చెరువులో మునకలు వేస్తున్నాడు కుర్రాడు.

ఛెంగున నీళ్లలో దూకాడు నర్సింహులు. రెండు నిమిషాలలో కుర్రాణ్ణి ఒడ్డుకి తీసుకువచ్చి, పడుకోబెట్టి పొట్టలో నీళ్లు కక్కించాడు.

కుర్రాడు కొంచెం తేరుకుని కదిలాడు.

కృతజ్ఞతగా చూసిం దా ఇల్లాలు.

"వెళ్తానమ్మా!" వాలు గడుగు లేశాడు నర్సింహులు.

"అగు, నాయనా!" ఆవిడ దగ్గిరకు వచ్చింది.

"నా కొడుకుని బతికించి పుణ్యం కట్టుకొన్నావు. నీ ఋణం ఎల్లా తీర్చుకోగల్ను? ఇంద! ఇది ఉంచుకో." అయిదు రూపాయల నోటు చేతిలో పెట్టింది.

"వద్దండమ్మా ఇది. నా కొద్దు." ఖంగారుపడ్డాడు నర్సింహులు.

"ఫర్వాలేదు. తీసుకో. వద్దనకు." ఆవిడ వెనుతిరిగి పోయింది.

ముగ్గురూ నడక సాగించారు.

"ఒరే, జోగులూ! ఇద్దీసుకో." రెండున్నర దీసి ఇచ్చాడు నర్సింహులు.

"అదేటి, మావా?" ఆశ్చర్యంగా జూసింది సీతాలు.

"నీకు తెల్దులే! ఇది వన్ బై టూ." నవ్వాడు నర్సింహులు.

✱ ✱ ✱

"ఇంకా రాడేటి ఈ నర్సింహులుగాడు. మాపటేళ సుక్కేసుకుందాం, రెడీ గుండమన్నాడు. ఏటి సేస్తున్నాడో ఏవో?" జోగులు గుడిసెలో పచార్లు చేస్తున్నాడు.

"ఆడి గుడిసెకే పోదాం" అనుకొని బయలుదేరాడు.

"ఒరే, నర్సింహులూ!" అరుస్తూ తలుపు తట్టాడు.

తలుపు తెరుచుకోలేదు.

"ఏటెసె!" పక్కనున్న కంతలోంచి చూశాడు.

కళ్ళు జిగేలుమన్నాయి.

నోట్లకట్టలు కుప్పలుగా పడి ఉన్నాయి.

'ఇంత డబ్బు ఎక్కడి దీడికి? కన్నం వేయలేదు గందా!'

"నర్సింహులూ!" తలుపు దబదబా బాదాడు.

'అరుణ'

# మణీంద్ర బెనర్జీ

## చరిత్ర కందని మృతవీరులు

గాంధీజీ ప్రవేశపెట్టిన సహాయ నిరాకరణోద్యమం విని, ఆంగ్లే ...ుల దురంతాలను రూపుమాపు లేకుండా ...యాలని కాలేజీలలో, పాఠశాలలలో ...దువుతున్న ఎంతో మంది విద్యార్థుయి ...మ తమ చదువులకు స్వస్తిచెప్పి ...జకీయాల్లోకి దూకారు. దేశమాత ...ిలుపు విని మణీంద్ర బెనర్జీకూడా ...దువుకు స్వస్తి చెప్పాడు. తన ...ివితాన్ని దేశంకొరకే అర్పించా లను ...న్నాడు. మణీంద్ర చిన్ననాటినుండీ ...ర్యసాహసాలు, పట్టుదల కలవాడు. ...తని తండ్రి పేరుపొందిన ఆయుర్వేద ...ద్యుడు. అతని తాత ఆ కాలంలో ...ప్యుటీ మేజిస్ట్రేట్‌గా పనిచేశాడు. అతని ...ండ్రి పారసీక భాషలో విద్వాంసుడు.

బ్రిటిష్ ప్రభుత్వం విప్లవవీరులందరినీ ...ంధించి జైల్లో పెట్టి, ఉరి తీయ ...గింది. కాని, ఒక్కొక్క వీరుని స్థానే ...ందలాది వీరులను తయారు చేయ ...గింది. మృత్యువు వాతబడ్డ వీరుల ...రణవార్త విని వీరు ఇంకా ఉత్సాహంతో ...ుం ...కు రాసాగారు. అలాంటి వారిలో ...ణీంద్ర బెనర్జీ ఒకడు. మృత్యువు ...ాతబడ్డ వీరుల సాహసకృత్యాలు అతనిలో ...ద్రేకాన్ని రేపి, ఉత్తేజాన్ని ప్రజ్వలింప ...శాయి. అతడు ఒక రివాల్వర్‌ను ...ంపాదించాడు. అందులో రెండే రెండు గుండ్లు మిగిలి ఉన్నాయి. అతని హృదయంలో అగ్నిపర్వతం బ్రద్దలైంది. అతడు ఎవరి కొరకో వీధులన్నీ గాలించ సాగాడు. ఆ వ్యక్తిని చంపనిదే నిద్ర పోగూడ దనుకున్నాడు.

1927 డిసెంబర్‌లో రాజేంద్రనాథ్ లాహిడీకి, అతని నలుగురు మిత్రులకు డిప్యుటీ సూపరింటెండెంట్ బెనర్జీ ఉరి శిక్ష విధించాడు. డిసెంబర్ 17 వ తేదీన రాజేంద్రనాథ్‌ను ఉరి తీశారు. 1928 జనవరిలో మణీంద్ర డిప్యుటీ సూపరింటెండెంట్‌పైకి పిస్తోల్ ప్రేల్చాడు. రెండు దెబ్బలతో రెండు గోలీలు పొట్ట లోకి దూరాయి. అయినా ఆ అధికారి చావు తప్పి బయట పడ్డాడు. మణీంద్రను పట్టుకొని చిత్రహింస పెట్టారు. హత్యా ప్రయత్నానికి గల కారణమేమిటని అడిగారు; కొట్టారు. అయినా, అతడు చలించలేదు. అతడు ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం ఇవ్వలేదు. పది సంవత్సరాల కారాగార శిక్ష విధించారు. మొదట అతనిని బనారస్ జైల్లో పెట్టారు. తరవాత ఫతేగఢ్ సెంట్రల్ జైలుకి మార్చారు. మణీంద్రునికి శచీంద్రనాథ్ సన్యాల్‌తో పరిచయం ఏర్పడింది. తరవాత రాజేంద్రనాథ్ లాహిడీతో పరిచయం ఏర్పడింది. రాజేంద్రనాథ్‌ను ఉరితీసిన సంఘటన అతన్ని కలచి వేసింది. అతని ఉరిశిక్షకు కారకుడైన డిప్యుటీ సూపరింటెండెంట్ బెనర్జీని హతమార్చా లనుకున్నాడు. తన మిత్రుని చంపిన పాపానికి ఫలితం చూపించా లనుకున్నాడు. కాని, తా నొకటి తలిస్తే దైవ మొకటి తలచింది. దైవం అతనికి తోడ్పడలేదు.

మణీంద్రుని కుటుంబంలోనివా రందరూ ఏదో ఒక విధంగా దేశసేవా కార్యక్రమాల్లో పాల్గొని జైలుకెళ్లిన వారే. అతని అన్న భూపేంద్ర జైలు నుండి రాగానే గతించాడు. అతని తమ్ములు ప్రభాస్, ఫణీంద్ర, మోహిత్, వసంత్ అందరూ జైలు జీవితాన్ని రుచి చూచినవారే. అతని కుటుంబమంతా అప్పుడు దేశసేవలోనే మునిగింది. జాతీయోద్యమాల్లో పాల్గొన్న కుటుంబా లలోకెల్ల ప్రసిద్ధి చెందింది వారి కుటుంబం.

మణీంద్ర జైల్లో తన దృష్టిని చదువుపైనే ఉంచాడు. జైల్లో అతడు ఎన్నో పుస్తకాలను చదివాడు. అతడు మొదట ధార్మికమైన పుస్తకాలను చదవసాగాడు. కాని, అతనికి అందులో తృప్తి లేదు. జైల్లో మన్మథనాథ్ గుప్త, యశ్‌పాల్ మిత్రుల సాహచర్యంవల్ల అతని దృష్టి నాస్తిక సంబంధమైన గ్రంథాలమీదికి మళ్లింది. అటుపైన అతడు మరణించేవరకు నాస్తికుడుగానే ఉన్నాడు. అతనితో జైలులో ఉన్న అతని మిత్రుడైన చంద్రమా సింగ్ జైలు పోలీసులు ఒక రాజకీయఖైదీని కొట్టి నందున నిరాహారదీక్ష పూనాడు. స్నేహి తుని బలపరుస్తూ మణీంద్రకూడా నిరాహారదీక్ష పూనాడు.

నిరాహారదీక్షలోనే మణీంద్రునికి జబ్బు చేసింది. ఆరోగ్యం క్షీణించ సాగింది. స్నేహితుల సలహా, పట్టుదల వల్ల అతడు నిరాహారదీక్ష విరమించాడు. అయినా, అతని ఆరోగ్యం కుదుట పడలేదు. అతన్ని ఆస్పత్రికి పంపించారు. అతని ఆరోగ్యం మరీ క్షీణించసాగింది. ఆరోగ్యంతోపాటు దృష్టికూడా మంద గించ సాగింది. బ్రిటిష్ ప్రభుత్వం అతడు చనిపోయే క్షణంలోకూడా స్నేహితులను దగ్గ రుండనీయ లేదు. 1934 జూన్ 20వ తేదీన అతడు జీవితయాత్రను చాలించాడు. చనిపోయేముందు తన స్నేహితుల నుద్దేశించి ఇలా అన్నాడు:

"భగవంతు డెక్కడున్నాడు? న్యాయం ఎక్కడుంది? ఈ ప్రపంచంలో దుష్టులకే స్థానం ఉంది. వారే సుఖాలన్నీ అనుభవిస్తారు. మంచివారికి అన్నీ కష్టాలే!"

—ఎ. పండరినాథ్

---

కొంచెం సేపటికి తలుపు తెరుచుకుంది. జోగులు లోపలి కెళ్లాడు.

నోట్ల కట్టలు లేవు.

"పోదాం, పదరా! పద, నుక్కేసు కుందాం. ఆలీశమయిపోయింది."

నర్సింహులు జోగులు భుజం తట్టాడు.

జోగులు తీక్ష్ణంగా నర్సింహులు కళ్లలోకి చూశాడు.

నర్సింహులు శరీరం కంపించింది. తడబడ్డాడు.

"ఏట్రా ఆ చూపు? దెయ్యం పట్టిందా? పద, పద."

"నా వన్ బై టూ ఇయ్యి, పోదాం." జోగులు దృఢంగా పలికాడు.

"వన్ బై టూ ఇక్కడేట్రా? నుక్కలో ఇస్తాను. పోదాం, పద."

"అక్కడ కాదెసె! ఇక్కడే!" నులక మంచంమీద బొంత లాగి పారేశాడు జోగులు.

నోట్లకట్టలు నర్సింహులు తేసి చూపి నవ్వాయి. తల దించుకున్నాడు.

"కన్నం ఏశావేటి?" జోగులు ప్రశ్నించాడు.

"నేదురా! అట్టాంటి పని జన్మలో సెయ్యను. ఎవరో నా రిక్షాలో సంచీ మర్చిపోయారు. అందులో ఉన్నాయి."

"ఊఁ! నా వన్ బై టూ ఇయ్యి, పోదాం."

"ఒరే, జోగులూ!" నర్సింహులు స్వరం కంపించింది.

"రూపాయో, అర్ధరూపాయో అయితే ఇద్దురా! కాని... ఇది వేలరూపాయలు. ఇందులో ఎట్టా ఇవ్వగల్రా? నా మన సొప్పదు. నా నివ్వలేను. అంత గ్గావ లంటే ఓ వంద రూపాయ లీసుకో."

వందరూపాయల నోటు జోగులు చేతిలో కుక్కాడు.

"పోదాం, పద. నుక్కేసుకుందాం. నీ కులిదీరా దాగు. డబ్బులు నే నిస్తా!"

"గట్టా కుదర్దు. నాకు వన్ బై టూ ఇయ్యాల్సిందే. నాకు రూపాయి దొరికి నప్పు డేవన్నావు? కట్టపడిందాట్లో తప్పితే మిగతా డబ్బు మనం వన్ బై టూ సేసుకోవాలన్నావు. మాట నిలబెట్టుకో. ఇయ్యి."

"నా నియ్యనెసే! బగమంతుడు దిగొచ్చినా ఇయ్యను."

"ఇయ్యవురా?" కోపంగా చూశాడు జోగులు.

"ఇయ్యను." మొండిగా అన్నాడు నర్సింహులు.

"ఏట్రా మవ్విచ్చేది?" జోగులు మంచంవైపు నడిచాడు.

నోట్లకట్టలు సగం దీసుకున్నాడు.

"జోగులా! డ బ్బక్క డెట్టరా!" నర్సింహులు కంఠంలో క్రౌర్యం కనిపించింది.

సీతాలు భయపడింది. గోడకు ఆతుక్కుపోయి గుడ్లప్పగించి చూడసాగింది.

"పెట్టడానికి కాదెసె దీసుకుంట." జేబులో కుక్కుకోబోయాడు.

"అక్కడ పెడతావా, పెట్టవా?" నర్సింహులు గర్జించాడు.

"ఏం బెదిరిత్తున్నావా? శానామందిని సూశాను." నిర్లక్ష్యంగా అన్నాడు జోగులు.

"పెట్టవురా?" జోగులు దవడ మీద బలంగా కొట్టాడు నర్సింహులు.

కింద పడ్డాడు జోగులు. దెబ్బతిన్న పులిలా చూశాడు.

"నన్ను కొడతావురా?" మెరుపులా లంఘించి నర్సింహులును కింద పడేసి బలంగా బాదసాగాడు.

సీతాలు భయంతో కంపించిపోయింది.


"ఓలమ్మో! రక్షించండి, బాబో" అని రోడ్డుమీదికి పరిగెత్తింది.

తన్నులు తిని నేలమీద పడున్నాడు నర్సింహులు.

"ఇయ్యడంట ఇయ్యడు. ఎవడికోసం మిస్తాడు? దొంగనాయాలు!"

మంచంకేసి నడిచాడు జోగులు. నోట్లు దీసి జేబులో కుక్కుకో సాగాడు.

చప్పుడు చేయకుండా కిందనుంచి




– కల్వి గోపాలకృష్ణ

# బలే తాతయ్యా!

(క్రిందటి సంచిక తరువాయి)

మిఠాయి పాపాయి కేక విన్న శాస్త్రజ్ఞుడు పరుగెత్తుతున్న కుక్కని ఆగమని ఆజ్ఞాపించాడు. పాపాయిని నోట కరుచుకుని పరుగిడుతున్న కుక్క గిరుక్కున వెనుదిరిగి ఆగిపోయింది.

వెంటనే శాస్త్రజ్ఞుడు కుక్క దగ్గిరికి వెళ్లి దాని నోట్లోంచి పాపాయిని జాగ్రత్తగా బయటికి తీశాడు. భయంతో వణుకుతూన్న మిఠాయిపాపాయికేసిచూస్తూ, "తమ్ముడూ, నిన్ను ఒంటరిగా వదిలిపెట్టిపోవటం నా తప్పే! ఇహమీదట ఇలా ఎన్నడూ జరగదులే! నిన్ను కంటికి రెప్పలా కాపాడవలసిన బాధ్యత నాది. మరేం భయంలేదు. నాతో రా. ఇంటికి పోదాం!" అంటూ శాస్త్రజ్ఞుడు మిఠాయి పాపాయిని జేబులో దాచి పెట్టుకుని ఇంటి ముఖం పట్టాడు.

ఇల్లు చేరుకోగానే పాపాయిని జేబులోంచి బయటికి తీశాడు. ఒక బల్లమీద పాపాయిని కూచోబెట్టి, కదలబోయాడు.

వెంటనే పాపాయి, "నన్ను ఒంటరిగా విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లకు, తాతయ్యా! మీరు ఇంట్లో లేనప్పుడు, మీ కుక్క మీదపడి కొరికితే, నా గతేం కాను?" అంది మిఠాయి పాపాయి దీనంగా.

"ఓ అదా! నీ కంత భయంగా ఉంటే, నా వెంట తీసుకెడతానులే! నా కుక్కని చూసి నువ్వేమీ కంగారు పడ నక్కర్లేదు. నే చెబుతున్నాగా-అది నీ జోలికి రాదులే! 'మంచి మనిషికి ఒక మాట, మంచి ఎద్దుకి ఒక దెబ్బ!' అని సామెత. నే నొకసారి చెబితే చాలు నా కుక్క ఎన్నడూ నా ఆజ్ఞని జవదాటి ఎరగదు! నువ్వు నిశ్చింతగా ఉండవచ్చు!" అని హామీ ఇచ్చాడు శాస్త్రజ్ఞుడు. ఆ తరవాత పక్క గదిలోకి వెళ్లి, ఒక పళ్ళెంలో ద్రాక్ష, అనాస, పనస, నారింజ, బత్తాయి, ఆపిల్ లాంటి రకరకాల పళ్లు పట్టుకొచ్చాడు. ఒక జాడీ నిండుగా తేనెకూడా తీసుకొచ్చి పెట్టాడు. ఆ తియ్యని పళ్ళు తిని, తమ్మని తేనె తాగమని శాస్త్రజ్ఞుడు బతిమాలాడాయు. ఆయన కోరికను మన్నించి మిఠాయి పాపాయి కడుపు నిండా పళ్లు తిని, తేనె తాగి తృప్తిగా త్రేప్పింది.

"తమ్ముడూ! ఈ రోజున ఇద్దరు విచిత్ర వ్యక్తుల్ని కలిశాను నేను" అంటూ మాట్లాడటం మొదలు పెట్టాడు శాస్త్రజ్ఞుడు.

"ఇద్దరు విచిత్రవ్యక్తులా? ఎవరు వాళ్ళు, తాతయ్యా?" అని అడ్డప్రశ్న వేసింది మిఠాయి పాపాయి.

"చీమల పట్టణాన్ని ధ్వంసంచేస్తున్న ఆ వింత ప్రాణిని చూశావు కదా? అందో విచిత్ర జీవి!" అన్నాడు శాస్త్రజ్ఞుడు.

"కేవలం చీమల్ని తింటూంది కనక, వింతప్రాణి అంటున్నావా, తాతయ్యా?" అని అడిగింది మిఠాయి పాపాయి.

"కాదు! అందుకోసం కాదు! అది పక్షులకు మల్లే గుడ్లు పెడుతుంది, పిల్లల్ని పొదుగుతుంది. కాని అది పక్షికాదు. గుడ్లు చితికి పిల్లలు బైటపడగానే జంతువులకి మల్లే ఆ పిల్లలకి పాలు కుడిపి పోషిస్తుంది. దాన్ని జంతువు అనటానికి కూడా వీల్లేదు. మరి అటు పక్షిజాతికిగాని ఇటు జంతు జాతికిగాని ఎటూ చెంద కుండా, మరో సరికొత్త జాతికి చెందిన ప్రాణి అన్న మాట! అందుచేత దాన్ని వింత ప్రాణి అంటున్నాను" అన్నాడు శాస్త్రజ్ఞుడు.

"అది సరే. ఇహ ఆ రెండో విచిత్ర ప్రాణి ఎవరు, తాతయ్యా?" అని మిఠాయి పాపాయి అడిగింది కుతూహలం కొద్దీ.

"హ...హ్హ...హ్హ... ఆ వ్యక్తి ఎవరో నువ్వు ఊహించుకోలేవా? ... ఒక్క క్షణం ఉండు. చూపిస్తాను" అంటూ శాస్త్రజ్ఞుడు పాపాయిని చేతిలోకి తీసుకుని గోడ దగ్గిరికి వెళ్లి ఒక అద్దం ముందు నిల బెట్టాడు. "అదిగో! అటు చూడు! నేను చెప్పిన ఆ రెండో జీవి అదిగో!" అంటూ అద్దంలోని మిఠాయి పాపాయి తాలుకు ప్రతిబింబాన్ని చూపించాడు.

"ఆరే! ఇంతదాకా నన్నుగూర్చే మాట్లాడుతున్నావన్న మాట! భేష్! నేనొక విచిత్ర జీవిగా కనిపిస్తున్నానా మీ దృష్టిలో! ఎందుచేత?" అని మళ్లీ ప్రశ్నించింది మిఠాయి పాపాయి.

"లోకంలో ఎన్నో వింతలు ఉన్నాయి. అందులో నువ్వొక వింతవి! నీ శరీరం చక్కెర పాకంతో తయారయిందేకదా? మరయితే, ప్రాణం ఎలా కలిగింది నీలో? నీలా ప్రాణం పోసుకుని, సజీవంగా లేచి తిరిగే మిఠాయి పాపాయిని నే నిదివరకు ఎక్కడా చూడలేదు ... అన్నట్టు పుస్తకాల్లో కూడా చదవలేదు. నిస్సందేహంగా నువ్వో విచిత్రజీవివే!" అన్నాడు శాస్త్రజ్ఞుడు.

"అయ్యో, పాపం! నన్ను గూర్చి పుస్తకాల్లో కూడా చదవలేదన్నమాట! చదవకపోతే ఏం? ఇప్పుడు ప్రత్యక్షంగా, మీ కళ్ల ఎదుట కనిపిస్తున్నానుకదా? అయినా మీకు నమ్మకం కుదరటం లేదా ఏమిటి? నన్ను గూర్చి పుస్తకాల్లో చదవకపోతే నమ్మరన్నమాట! అవునా?" అంది మిఠాయి పాపాయి వేళాకోళంగా.

"ప్రత్యక్షంగా నా కళ్లముందు ప్రాణమున్న ఒక మిఠాయి పాపాయి నిలబడి ఉండటం నిజమే! అందులో సందేహ మేమీ లేదు! కాని, నీలాంటి ప్రాణి లోకంలో పుట్టటం సాధ్యమేనా అని నా అనుమానం! ఆ సంగతి బోధపడేటట్టు లేదు. రోజూ మనం తింటూన్న ఆహారం మాంసకృత్తులుగా మార్పిడి పొందుతుంది. ఈ మాంసకృత్తులు మన శరీరంలో సజీవంగా ఉంటున్నాయి. ఈ విషయం మన కందరికీ తెలుసు! కాని, మిఠాయితో తయారుచేయబడిన బొమ్మకి జీవం ఎలా వచ్చిందో బోధపడటం లేదు! బొమ్మకి ప్రాణం వచ్చేందుకు బొత్తిగా వీల్లేదు కదా?" అని శాస్త్రజ్ఞుడు తనలో తాను గొణుక్కున్నాడు.

"వీల్లేదా? వీల్లేకపోతే నాకు ప్రాణం ఎలా వచ్చింది మరి?" అని అడ్డప్రశ్న వేసింది మిఠాయి పాపాయి.

"ఒక్క నిమిషం ఓపికపట్టు, తమ్ముడూ!" అని శాస్త్రజ్ఞుడు మళ్లీ ఏవో ఆలోచనల్లో మునిగిపోయాడు.

"చెట్టుచేమలు మట్టిలోని పోషక పదార్థాలు, గాలిలోని కర్బన వాయువు, తగు పాళ్లలో కలిపి సూర్యరశ్మి వేడితో వంట వండి తియ్యటి చక్కెరని తయారు చేస్తున్నాయి ..." స్వగతంగా చెప్పుకుపోయాడు శాస్త్రజ్ఞుడు.

శాస్త్రజ్ఞుడి మాటలకి అడ్డుతగిలి మిఠాయి పాపాయి అంది: "ఏమిటేమిటి? మట్టి, గాలి — వీటి సాయంతో చెట్టు చేమలు చక్కెర తయారు చేసుకుంటాయా? అలా అయితే మీరు కూడా వాటిలాగా చక్కెర తయారు చేసుకోవచ్చు గదా?"

"వీల్లేదు! ఆ పద్ధతి ఏమిటో మానవుడికి ఇంకా బోధపడలేదు. మట్టిలోంచి మామిడి పళ్లని, ఇసుక

---

లేచాడు నర్సింహులు. మూలనున్న ఇనపఊచ తీశాడు.

జోగులు వెనక్కి తిరిగేటప్పుగా ఖంగా నెత్తిమీద ఒక్క పెట్టు పెట్టాడు.

'అమ్మో!' అని పొలికేక పెట్టి నేల కూలాడు జోగులు.

* * *

"రండి, బాబూ, రండి." సీతాలు పోలీసుల్ని పిలిచి తలుపు తీసింది. ఏడవటం మొదలుపెట్టింది. నిశ్చేష్టురా లయిపోయింది.

రక్తపుమడుగులో జోగులు...చేతిలో ఇనపఊచతో నర్సింహులు ... చెల్లాచెదురుగా నోట్లకట్టలు...

పోలీసులు తమ పని మొదలుపెట్టారు. సీతాలు నోట్లో గుడ్డ కుక్కుకొని నవ్వారు.

• • •

"ఏం కావాలి?"

"వన్ బై టూ టీ!"

తలకి కట్టు కట్టుకొని ఒక్కడే కూర్చున్న జోగుల్ని చూసి నవ్వాడు

"వన్ బై టూ యా?"

ఉలిక్కిపడి చూశాడు. జైల్లో ఉన్న నర్సింహులు రూపం కళ్లముందు మెదిలింది జోగులికి.

"ఏం వద్దు." బయటకు నడిచాడు. రిక్షా మువ్వల చప్పుడు చేసుకుంటూ ముందుకు కదిలింది. ☆